

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 30 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 31, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్












డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




# సమసిపోతున్న సంవత్సరం !



- తాగుడాటలో ప్రాణాల వేట
- మసక బారుతున్న మానవత్వం
- యువతను చెడగొడుతున్నది ఎవరు
- 2025లో దేశవ్యాప్తంగా బహు గడ్డుకాలం
- చరిత్ర గుర్తించని బాధలను అనుభవించిన ప్రజలు
- దేశవ్యాప్తంగా మనుషుల విలువలు దిగజారిపోయాయి
- చెడ్డీలు ప్యాంట్లు చెలామని దారులాయే
- సంబరాల కోసం మనుషుల ప్రాణాలను బలిగొన్నారు
- మనుషుల బాగోతాలు బట్టబయలయ్యాయి
- రాజకీయ ముసుగులో రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు
- డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్
(జై భీమ్ డెస్క్)

2025 సంవత్సరం దేశ ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేసిందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.దేశ ప్రయోజనాల కన్నా వ్యక్తుల ప్రయోజనాలు రాజకీయ నాయకుల ప్రయోజనాలు బలపరచబడి దేశ ప్రజలు అగాదానికి లోనైనంత కష్టాలను అనుభవించారన్నారు. దేశవ్యాప్తంగా యువత విచ్చలవిడి అలవాట్లకు బానిసలు కావడానికి 2025 సంవత్సరం వేదికగా నిలిచిందని చెప్పుకోవాలన్నారు.రాజకీయ నాయకులు యువతను చెడుదారి మల్లించారని యువత జీవితాలను రాజకీయ నాయకుల స్వార్థాల కోసం వాడుకున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు.కష్టాలను అనుభవిస్తూ ఆర్థిక పరిస్థితులను అనుభవిస్తూ చదువుకుంటున్న యువతను రాజకీయ నాయకులు ఆకర్షితులుగా చేసుకొని వాళ్ల వాళ్ల పార్టీలను బలోపేతం చేసుకోవడం కోసం యువతను తిప్పుకొని వాళ్ల చదువులను పక్కన పెట్టే విధంగా భవిష్యత్తును పక్కన పెట్టే విధంగా జీవిత లక్ష్యాలను పక్కన పెట్టే విధంగా యువతచే జెండాలు మోయించుకొని యువత జీవితాలపై రాజకీయ ప్రభావాన్ని పెంపొందించారన్నారు.వాస్తవం గమనించినట్లయితే ప్రతి పార్టీలోని రాజకీయ నాయకులు వాళ్ళంతట వాళ్ళు వ్యక్తిగతంగా ఎంతో అభివృద్ధి చెందినారని రాజకీయపరంగా ఆర్థికపరంగా సామాజికపరంగా లెక్కలేనంత ఉన్నతమైన స్థితిలోనికి

- మిగతా 2లో..





## రాష్ట్రంలో మహిళలపై దాడుల కేసులు పెరిగాయి : డీజీపీ

హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :

తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇయర్ ఎండింగ్ నేపథ్యంలో (మంగళవారం) ప్రెస్ మీట్ నిర్వహించారు. 2025 ఏడాదికిగానూ పోలీసుల పనితీరుపై నివేదికను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని చెప్పారు. పోలీసులు ఎంతో సేవాభావంతో పని చేస్తున్నారని, ప్రాణాలకు తెగించి శాంతిభద్రతలను రక్షిస్తున్నారని అన్నారు. 2025లో తెలంగాణలో 782 హత్యలు జరిగాయని, క్రైమ్ రేట్ 2.33 శాతం తగ్గిందని డీజీపీ తెలిపారు. ఈ ఏడాది 509 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. వర్షాలు, వరదల సమయంలో పోలీసులు సహాయక బృందాలతో సమన్వయంగా పని

- మిగతా 2లో..

## విద్యార్థినిని చితకబాదిన వార్డెన్..



ఎస్సీ గురుకులంలో ఘటన !

భూపాలపల్లిలోని హాస్టల్‌లో అమానుషం

రహస్యంగా వీడియో తీసిన తోటి విద్యార్థినులు

వార్డెన్‌పై మండిపడుతున్న విద్యార్థి సంఘాలు

2



## గద్వాలలో దారుణం

మైనర్ కూతురిని గర్భవతిని చేసిన తండ్రి

గద్వాల జిల్లా కేంద్రంలో సభ్యసమాజం తలదించుకునే ఘటన

పదహారేళ్ల కూతురిపై పలుమార్లు లైంగిక దాడి చేసిన తండ్రి

విషయం బయటకు రాకుండా బాలికకు అబార్షన్ చేయించిన వైనం

బాధితురాలి తల్లి ఫిర్యాదుతో నిందితులిద్దరినీ అరెస్ట్ చేసిన పోలీసులు

2

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

వైష్ణవ ఆలయాల్లో ప్రారంభమైన వైకుంఠ ద్వార దర్శనాలు



2



## నూతన వేడుకల్లో క్యాబ్ సర్వీసులపై పోలీసుల నజర్

ప్రయాణికులకు ఇబ్బంది ం కలిగిస్తే చర్యలు తప్పవు

ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలన్న పోలీసులు

వివరాలు 3లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# దుర్గం చెరువు కబ్జా ఎలా జరిగిందో శాటిలైట్ చిత్రాలు విడుదల చేసిన హైడ్రా

**దుర్గం చెరువు ఆక్రమణలకు అద్దం పడుతున్న హైడ్రా విడుదల చేసిన శాటిలైట్ చిత్రాలు**

**ఇనార్బిట్ మాల్ వైపు కబ్జా కోరల్లో చిక్కుకున్న 5 ఎకరాల స్థలం స్వాధీనం**

**మట్టితో పూడ్చి పార్కింగ్ పేరుతో నెలకు రూ.50 లక్షల దందా చేసిన వైనం**

**160 ఎకరాల విస్తీర్ణంలోని చెరువు నేడు 116 ఎకరాలకు కుంచించుకుపోయిన పరిస్థితి**




హైదరాబాద్, జై భీమ్ న్యూస్

చారిత్రక దుర్గం చెరువును కబ్జాదారులు ఎలా కబళించారో కళ్లకు కట్టే సాక్ష్యాలను హైడ్రా బయటపెట్టింది. ఒకప్పుడు 160 ఎకరాల విస్తీర్ణంతో అలరారిన ఈ చెరువు, నేడు 116 ఎకరాలకు ఎలా కుంచించుకుపోయిందో వివరిస్తూ 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్' సహకారంతో శాటిలైట్ చిత్రాలను విడుదల చేసింది. దశాబ్దాలుగా సాగిన ఈ ఆక్రమణల పర్వాన్ని ఈ చిత్రాలు స్పష్టంగా బట్టబయలు చేస్తున్నాయి. గోల్కొండ కోట నివాసులకు దాహార్తిని తీర్చిన ఈ 'సీక్రెట్ లేక్'.. నేడు కబ్జాల చెరలో చిక్కుకుంది. హైడ్రా విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 1976 నాటికే దుర్గం చెరువులో 29 ఎకరాలు కబ్జాకు గురై 131.66 ఎకరాలకు తగ్గింది. ఆ తర్వాత 1995 వరకు సురక్షితంగా ఉన్నప్పటికీ, 1995 నుంచి 2000 మధ్య మరో 10 ఎకరాలు అన్యాక్రాంతమై 121 ఎకరాలకు పడిపోయింది. 2000 సంవత్సరం నుంచి నేటి వరకు మరో 5 ఎకరాలు కబ్జా కోరల్లోకి వెళ్లినట్లు శాటిలైట్ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. తాజాగా మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ వైపు దాదాపు 5 ఎకరాల మేర జరిగిన ఆక్రమణలను హైడ్రా మంగళవారం విజయవంతంగా తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కబ్జాలను నిర్ధారించుకున్నారు. అక్కడ 10 నుంచి 15 మీటర్ల మేర మట్టిని చెరువులో డంప్ చేసి, ఆ స్థలాన్ని చదును చేసి భారీ పార్కింగ్ దందాను నడిపిస్తున్నారు. స్కూల్ బస్సులు, ఐటీ ఉద్యోగుల క్యాబ్‌ల పార్కింగ్ కోసం ఈ స్థలాన్ని వాడుతూ, నెలకు దాదాపు రూ.50 లక్షల వరకు అద్దెలు వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఓ ప్రజాప్రతినిధి అండదండలతోనే ఈ వ్యవహారం నడుస్తోందని, ఆక్రమిత స్థలం తనదేనంటూ సదరు ప్రజాప్రతినిధి క్లెయిమ్ చేస్తున్నట్లు సమాచారం. ఎలాంటి భూ రికార్డులు లేకుండానే ఏళ్ల తరబడి ఈ దందా సాగుతోంది. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి కూడా ఈ ఆక్రమణలు అడ్డుగా మారాయి. మంగళవారం జరిగిన ఆపరేషన్‌లో హైడ్రా అధికారులు పార్కింగ్‌లోని వాహనాలను ఖాళీ చేయించి, ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేశారు. త్వరలోనే డంప్ చేసిన మట్టిని కూడా తొలగించి చెరువు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ రికార్డుల ఆధారంగా చెరువు పూర్తి విస్తీర్ణాన్ని పక్కాగా తేల్చే పనిలో హైడ్రా నిమగ్నమైంది.

# తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం...

**సి.ఐ వింగ్ సమాచారంతో 62 డ్రగ్స్ నెట్‌వర్క్‌లు ఛేదించిన పోలీసులు**

**తెలంగాణలో 62 డ్రగ్స్ ముఠాలను ఛేదించిన సి.ఐ వింగ్**

**ఏడాది మొత్తంలో 171 మంది నిందితుల అరెస్ట్**

**న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్‌లో ప్రత్యేక డ్రైవ్**

**పబ్‌లు, క్లబ్‌లపై కొనసాగుతున్న ఆకస్మిక తనిఖీలు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఈ ఏడాది (2025) రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ (సి.ఐ) విభాగం అందించిన పక్కా సమాచారంతో జరిపిన ఆపరేషన్లలో 62 డ్రగ్స్ ముఠాలను ఛేదించి, 171 మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ చర్యలతో డ్రగ్స్ రవాణా వ్యవస్థకు గట్టి దెబ్బ తగిలినట్లయింది. సి.ఐ విభాగం నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం ఆధారంగా, వివిధ ఏజెన్సీలతో కలిసి పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ఈ దాడులు నిర్వహించారు. అరెస్టయిన వారిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నట్లు తెలిసింది. 2025 సంవత్సరం పొడవునా ఈ ఆపరేషన్లు కొనసాగినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లో పోలీసులు డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా పెట్టారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ), ఈగిల్ ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు నగరంలోని పబ్‌లు, క్లబ్‌లు, బార్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందుకోసం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇటీవల సైబరాబాద్ పోలీసులు, ఈగిల్ ఫోర్స్ సంయుక్తంగా ఒక డీజే పార్టీపై జరిపిన దాడిలో డ్రగ్స్ తీసుకున్న 8 మందిని గుర్తించారు. వీరంతా ఇప్పటికే పోలీసుల అనుమానితుల జాబితాలో ఉన్నవారేనని అధికారులు తెలిపారు. అలాగే, డిసెంబర్ 27, 28 తేదీల్లో హెచ్-న్యూ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో 65 మందిని స్క్రీన్ చేయగా, ఒకరు గంజాయి తీసుకున్నట్లు పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన వారికి శిక్ష విధించడం కంటే, వారి తల్లిదండ్రులకు సమాచారమిచ్చి కౌన్సెలింగ్, పునరావాసం కల్పించడమే తమ లక్ష్యమని పోలీసులు వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో మహిళలపై దాడుల కేసులు పెరిగాయి : డీజీపీ

మొదటి పేజీ తరువాయి

చేశారని చెప్పారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ సభలను అడ్డంకులు లేకుండా జరుపుకున్నామని టీజీ పోలీస్ బాస్ చెప్పారు. ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ పర్యటన కూడా విజయవంతమైందని అన్నారు. తెలంగాణ స్టేట్ పోలీసింగ్‌లో టాప్ ప్లేస్‌లో ఉందని తెలిపారు. తెలంగాణ టూరిస్ట్ పోలీస్ విభాగం పెట్టామని, అందులో 80 మంది సిబ్బంది ఉన్నారని చెప్పారు. ఫీడ్ బ్యాక్ కోసం ప్రతి పోలీస్‌స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ పెట్టినట్లు డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుతోపాటు ఐబొమ్మ రవి కేసుపైనా ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణలో ఉందని, ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. ఐబొమ్మ రవి కేసులో ఏం చేయాలో తమకు తెలుసని అన్నారు. 2024తో పోలిస్తే 2025లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 5.6 శాతం పెరిగిందని అన్నారు. అత్యాచారం కేసులు కూడా 2024తో పోల్చితే 2,945 నుంచి 2,549కి తగ్గాయని చెప్పారు. దోపిడీ కేసులు 703 నుంచి 512కు తగ్గాయన్నారు. అల్లర్ల కేసులు 324 నుంచి 186కు తగ్గాయని చెప్పారు. కిడ్నాప్ కేసులు 1525 నుంచి 1145కు తగ్గాయని చెప్పారు.

# సమిసిపోతున్న సంవత్సరం

మొదటి పేజీ తరువాయి

చేరిపోయారన్నారు.అలాంటి సందర్భాల్లోనే యువతకు ఉద్యోగాలు, విద్యా వసతులు కల్పించాల్సిన బాధ్యతను రాజకీయ నాయకులు మరచి పోవడం వల్ల యువత చెడు మార్గాలను ఎంచుకొని నూతన చెడు అలవాట్లకు బానిసలై పోతున్నారన్నారు.దేశవ్యాప్తంగా ప్రాంతాభిప్రాయాలు లేకుండా ప్రధాన ప్రాంతాలను గుర్తించకుండా ఎక్కడబడితే అక్కడ ఓయో రూముల ప్రభావం వైన్స్ ల ప్రభావం విచ్చలవిడిగా పెరిగిపోయిందని తీవ్రంగా ధ్వజమెత్తారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా భారతదేశంలో ఏడవ వింత కొనసాగుతుందని దానిని మత స్వార్థపరులు మతసామరస్యపరులను వేధిస్తూ, ఇతర మతస్తులను ద్వేషించడం అవహేళన చేయడం హీనపరచడం మొదలుకొని దాడులు చేయడం ఆస్తులను ధ్వంసం చేయడం ప్రాణాలు తీయడం విపరీతంగా పెరిగిపోయాయన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో చెడ్డి బ్యాచీలు ప్యాంట్ బ్యాచ్చులుగా మారిపోయి సామాన్య ప్రజలపై విపరీతమైన దాడులకు ఎగబడుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా యువత ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉంటుండగా పక్క దేశాలతో పోల్చి చూసుకుంటే భారతదేశపు యువత అభివృద్ధిలో చిట్టచివరి స్థానంలో ఉంటున్నారని గుర్తు చేశారు.యువతీ యువకులు ఫ్యాషన్ జీవితాలకు అలవాటు పడి గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయిలకు చేరుకొని దుబారా జీవితాలకు అలవాటుపడుతూ డ్రగ్స్ గంజాయి అలవాట్లతో మొదటి స్థానంలోనికి చేరిపోయారన్నారు.గతంలో భారత దేశ యువత ఇతర దేశాలతో పోల్చి చూసినప్పుడు అన్ని రంగాలలో ముందుండేవారని ప్రస్తుతం అన్ని రంగాలను వదిలేసి వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తూ యధారాజ తథా ప్రజా అన్నట్లుగా పాలకుల తీరును అలవాటు చేసుకుని దేశానికి భారమైపోతున్నట్లుగా జీవిస్తున్నారన్నారు.యువత బలవన్మరణాలకు పాల్పడడం స్త్రీలు భర్తలను చంపడం భర్తలు భార్యలను చంపడం రాజకీయ నాయకులు ప్రత్యర్థులను చంపడం ప్రత్యర్థులు రాజకీయ నాయకులపై కక్షకట్టడం,రాజకీయ నాయకులు మతవిద్వేషాలు రెచ్చగొట్టడం ప్రభుత్వాలు ఆస్తులను సంపాదించుకోవడం,మేధావులు మౌన ప్రదర్శన కొనసాగిస్తుండడం,ప్రజాస్వామ్యవాదులు పక్కదారి పడుతుండడం,ఇవన్నీ మనం చూస్తుండగానే రెప్పపాటులో జరిగిపోతున్నాయని తీవ్రమైన మనోవేదన చెందారు.ఆలోచనపరులైన ప్రజాస్వామ్య వాదులు కూడా సమాజాన్ని పట్టించుకోవాలంటే ఒక అడుగు వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తున్నారని దానికి ప్రధానమైన కారణం ప్రభుత్వాలు పాటిస్తున్న మొండి వైఖరే అన్నారు.సినారె( సింగిరెడ్డి నారాయణరెడ్డి) మహాకవి మానవత్వమును చర్చిస్తూ సమాజంలో మానవుడు దేన్నైనా తెలుసుకోగలుగుతున్నాడు దేన్నైనా కనుగోగలుగుతున్నాడు గాని తన మనసులోని మానవత్వాన్ని మాత్రం కప్పిపుచ్చుతున్నాడని దానివల్ల మానవ జన్మలో మానవత్వానికి విలువ లేకుండా పోతుంది అన్నది వాస్తవం అన్నారు. భూ ఉపరితనంలోని ప్రాంతాలను భూ చుట్టుపక్కల ప్రాంతాలను ఆకాశంలోని అన్ని వింతలను పసిగట్టే అంత సైన్సు అభివృద్ధి చెందిందని తెలుపుతూనే మనిషిలోని అంతరంగంలో దాగి ఉన్న చెడు స్వభావాన్ని మాత్రం ఏ విధమైన సైంటిస్ట్ గాని సైన్స్ గాని సాంకేతిక పరిజ్ఞానం గాని కవులు కళాకారులు పండితులు కనుగొనలేక పోతున్నారని దానివల్ల మనిషి స్వభావం దినదినం అన్ని రీతులుగా దిగజారి పోతుండడం ఎవరు కనిపెట్టలేకపోతున్నారన్నారు. 2025 సంవత్సరం మనుషుల జీవితాలను శాసించిందని మానవత్వం విలువలను దిగజార్చిందని చరిత్రలో మిగిలిపోయే విధంగా దేశవ్యాప్తంగా నాశనాన్ని తలపెట్టిన సంవత్సరం ఏదైనా ఉందంటే అది కేవలం 2025 అన్నారు.ప్రస్తుతం దేశంలో రాష్ట్రాలలో విచ్చలవిడి అవినీతి జరుగుతుందని ప్రతి మనిషి డబ్బు చుట్టూ పరిభ్రమిస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు.డబ్బు సంపాదనలో మానవత్వం విలువలను మరిచిపోయి బజారుతనాన్ని ప్రదర్శిస్తున్నారని వాటిని కొనసాగిస్తున్న ప్రతి మనిషి ఏదో ఒక రోజు అవహేళనకు గురికాక తప్పదు అన్నారు.సమాజంలో బతకాలంటే బరితెగించాలనే విధానాన్ని ప్రభుత్వాలు ప్రభుత్వ యంత్రాంగాలు పతాక స్థాయిలో కొనసాగిస్తున్నాయన్నారు. సాధారణ ప్రజలు ఒకవైపు అన్నం దొరకక అలమటిస్తుంటే పైస సంపాదన ఎక్కువైన మనుషులు సమాజాన్ని పాడు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.దేశ అభివృద్ధి కోసం జరిగే పాలన కన్నా దేశం నాశనం అవ్వడానికి కొనసాగే పాలననే ప్రజలు ఎక్కువగా కోరుకుంటున్నారని దానివల్ల రాజకీయ నాయకులు ఎంతటి మోసాలు చేసిన ప్రజలకు అంతుచిక్కని ఆదర్శవంతులలాగా కనిపిస్తుండడంతో నాయకుల ఆగడాలు పెరిగిపోయి ఏకంగా ప్రజాస్వామ్యంపై దాడి చేసే స్థాయికి ఎదిగిపోతున్నారన్నారు.నిజాన్ని నిజం అని అబద్ధాన్ని అబద్ధం అని ప్రజలు గుర్తించనంత కాలం దేశాన్ని దరిద్రం వెంటాడుతూనే ఉంటుందని ప్రజలు మేలుకోకపోతే చివరకు తినే అన్నం కూడా కరువయ్యే ఆస్కారం ఉందన్నారు నిజాయితీ ముసుగులో జరుగుతున్న అవినీతిని అంతం చేయాలని అలాంటప్పుడే నూతన సంవత్సరంలోనైనా దేశవ్యాప్తంగా సమానత్వానికి ప్రాధాన్యత దొరుకుతుందని వ్యక్తిగత అభిప్రాయాన్ని వెల్లడించారు.సమాజం పతాక స్థాయిలో నాశనం చేయబడుతుండగా దానిని కాపాడుకోవాలనే భావన సామర్థ్యం కలిగిన ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు అలా లేని వారు జీవించి కూడా లాభం లేదు అన్నారు.

# గద్వాలలో దారుణం

**మైనర్ కూతురిని గర్భవతిని చేసిన తండ్రి**

**గద్వాల జిల్లా కేంద్రంలో సభ్యసమాజం తలదించుకునే ఘటన**

**పదహారేళ్ల కూతురిపై పలుమార్లు లైంగిక దాడి చేసిన తండ్రి**

**విషయం బయటకు రాకుండా బాలికకు అబార్షన్ చేయించిన వైనం**

**బాధితురాలి తల్లి ఫిర్యాదుతో నిందితులిద్దరినీ అరెస్ట్ చేసిన పోలీసులు**

గద్వాల, జై భీమ్ న్యూస్

తెలంగాణలోని గద్వాల జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన వెలుగుచూసింది. రక్షించాల్సిన తండ్రే భక్షకుడిగా మారి కన్న కూతురిపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. మైనర్ అని కూడా చూడకుండా లైంగిక దాడి చేసి ఆమెను గర్భవతిని చేశాడు. ఈ పాపానికి నిందితుడి మొదటి భార్య సహకరించడమే కాకుండా, బాలికకు అబార్షన్ చేయించి విషయం బయటకు రాకుండా జాగ్రత్తపడింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో పోలీసులు నిందితులిద్దరినీ అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గద్వాల జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తికి కొన్నేళ్ల కిందట వివాహమైంది. పిల్లలు పుట్టకపోవడంతో భార్య చెల్లిని రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు నలుగురు పిల్లలు పుట్టగా, అనంతరం మొదటి భార్యకు కూడా ఇద్దరు పిల్లలు కలిగారు. అందరూ కలిసి ఒకేచోట ఉంటున్నారు. అయితే, ఆ వ్యక్తి వక్రబుద్ధితో తన రెండో భార్య కూతురు (16)పై కన్నేశాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం నిందితుడి మొదటి భార్యకు తెలిసింది. విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందని భావించిన ఆమె.. భర్తను మందలించాల్సింది పోయి అతనికి సహకరించింది. గుట్టుచప్పుడు కాకుండా బాలికకు అబార్షన్ చేయించింది. అయితే, బాధితురాలు ఇటీవల తన నరకయాతనను స్థానికంగా ఉండే ఓ మహిళకు చెప్పుకుని కన్నీరుమున్నీరైంది. దీంతో ఆ మహిళ వెంటనే బాలిక తల్లికి సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘోరం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి.. అఘాయిత్యానికి పాల్పడిన తండ్రితో పాటు అతనికి సహకరించిన మొదటి భార్యను అదుపులోకి తీసుకున్నారు. తండ్రి చేసిన పనికి స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**వైష్ణవ ఆలయాల్లో ప్రారంభమైన వైకుంఠ ద్వార దర్శనాలు**

తిరుమల, జై భీమ్ న్యూస్

తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న తెలంగాణ సీఎం శ్రీవారి దర్శనం అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించిన అర్చకులు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వైష్ణవ ఆలయాలు వైకుంఠ ఏకాదశి శోభతో వెలిగిపోతున్నాయి. భక్తులు వేకువజామున 2 గంటల నుంచే ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయాలకు తరలివచ్చారు. తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి 1.30 గంటల నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభమయ్యాయి. మొదట వీఐపీలకు వైకుంఠ ద్వారం గుండా శ్రీవారి దర్శనం కల్పించగా, సాధారణ భక్తులకు ఉదయం 6 గంటల నుంచి దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వేకువజామునే శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం రాత్రే తిరుమలకు చేరుకున్న ముఖ్యమంత్రి కుటుంబానికి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి సీఎం కుటుంబానికి తీర్థప్రసాదాలు అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల గిరులు, ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారుమోగుతున్నాయి.

# విద్యార్థినిని చితకబాదిన వార్డెన్..

**ఎస్సీ గురుకులంలో ఘటన !**

**భూపాలపల్లిలోని హాస్టల్‌లో అమానుషం**

**రహస్యంగా వీడియో తీసిన తోటి విద్యార్థినులు**

**వార్డెన్‌పై మండిపడుతున్న విద్యార్థి సంఘాలు**

భూపాలపల్లి, జై భీమ్ న్యూస్

తెలంగాణలోని భూపాలపల్లి ఎస్సీ బాలికల గురుకుల వసతి గృహంలో అమానుష సంఘటన చోటుచేసుకుంది. హాస్టల్ వార్డెన్ ఓ విద్యార్థినిని చితకబాదుతున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కొట్టొద్దని, క్షమించాలని విద్యార్థిని వేడుకుంటున్నా వార్డెన్ వినిపించుకోకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ ఘటనను ఓ విద్యార్థిని రహస్యంగా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. విద్యార్థినిని విచక్షణారహితంగా కొట్టిన సదరు వార్డెన్ ను కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. భూపాలపల్లిలోని ఎస్సీ బాలికల గురుకులంలో చదువుకుంటున్న ఓ విద్యార్థిని ఇటీవల పరీక్ష రాశాక చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. విద్యార్థిని కనిపించడంలేదని వార్డెన్ తో పాటు తోటి విద్యార్థినులు ఆందోళన చెందారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. ఆ తర్వాత బాలిక తిరిగి హాస్టల్ కు తిరిగిరావడంతో.. వార్డెన్ భవానీ ఆమెను తన గదికి పిలిపించుకుంది. పరీక్ష రాశాక ఎక్కడికి వెళ్లావంటూ కర్రతో కొట్టింది. 'నువ్వు కనిపించకుండా పోయిన తర్వాత నేను ఎంత ఆందోళన చెందానో తెలుసా.. నా ఉద్యోగం రిస్క్ లో పడేలా చేస్తావా' అంటూ వార్డెన్ భవానీ ఆ విద్యార్థినిని కొట్టడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. వార్డెన్ పై విద్యార్థినుల ఆరోపణలు.. వార్డెన్ భవానీ ప్రతిరోజూ ఏదో ఒక సాకుతో తమను కొడుతుందని హాస్టల్ విద్యార్థినులు ఆరోపించారు. తమ తోటి విద్యార్థినిని విచక్షణారహితంగా కొట్టిన వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వార్డెన్ ను సస్పెండ్ చేయాలంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి.

# బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ కె రామకృష్ణారావు

**నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా బడుగు చంద్రశేఖర్,**

**నిజామాబాద్ కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి నియామకం**

**జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్లుగా జి శ్రీజన, టి వినయ్ కృష్ణారెడ్డిల నియామకం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం నల్గొండ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇలా త్రిపాఠిని నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా బడుగు చంద్రశేఖర్‌ను ప్రభుత్వం నియమించింది. నారాయణపేట అదనపు కలెక్టర్‌గా ఉమాశంకర్ ప్రసాద్ నియమితులయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) అదనపు కమిషనర్లుగా జి. శ్రీజన, టి. వినయ్ కృష్ణారెడ్డిలను ప్రభుత్వం నియమించింది. మరోవైపు వాణిజ్య పన్నుల శాఖలో ప్రభుత్వం భారీగా బదిలీలు చేపట్టింది. వివిధ హోదాల్లో ఉన్న 21 మంది అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాణిజ్య పన్నుల శాఖ అధికారులను పలు డివిజన్లకు నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో హైదరాబాద్ రూరల్ ఏజేసీగా రాజేశ్ కుమార్, పంజాగుట్ట ఏజేసీగా సుధామల్లు రజిని, సికింద్రాబాద్ ఏజేసీగా శ్రీలక్ష్మి మంగళదీప్తిని నియమించారు.

# పర్యాటక రంగాన్ని తీర్చిదిద్దాలి

**దేశానికి దిక్సూచిగా మార్చాలి**
**పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్,డిసెంబరు 30(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశానికే దిక్సూచిగా తీర్చిదిద్దాలని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వినూత్న మార్పులు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం తారామతి బరాదరిలో 'టూరిజం అండ్ ఇట్స్ విజన్ 2026' మేధోమథన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీటీడీసీ రూపొందించిన టేబుల్ క్యాలెండర్ 2026ను ఆవిష్కరించారు. అనంతరం టూరిజం అండ్ ఇట్స్ విజన్ ? 2026 వర్క్‌షాప్‌లో అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడారు మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. ప్రకృతి, వారసత్వ సంపదే తెలంగాణ బలమని చెప్పుకొచ్చారు. కొత్త అద్భుతాలు కాదని.. ఉన్న వనరులకు మెరుగులు పరిస్తే చాలని తెలిపారు. దేశీ, విదేశీ పర్యాటకులు తెలంగాణ వైపు చూసేలా తాము ప్రణాళికలు రచిస్తున్నామని వివరించారు. గ్రామీణ అద్భుతాలను నగరవాసులకు చేరవేయాలని సూచించారు. పర్యాటక రంగంలో నూతన ఒరవడి రావాలని కోరారు. పర్యాటక అద్భుతాలను ప్రపంచానికి చూపాలని అన్నారు. తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుదామని తెలిపారు. వినూత్న ఆవిష్కరణలతో పర్యాటకులను ఆకర్షించాలని చెప్పుకొచ్చారు. వసతులు, హాస్పిటాలిటీలో రాజీ పడొద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.



# ప్రియాంక తనయుడు రెహానా నిశ్చితార్థం

**జాతీయ మీడియాలో కథనాలు**

**న్యూఢిల్లీ,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ, పారిశ్రామికవేత్త రాబర్ట్ వాద్రా కుమారుడు రేహాన్ వాద్రా త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఆయన ఎంగేజ్‌మెంట్ జరిగినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తన స్నేహితురాలు అవీవా బేగ్‌తో రేహాన్ నిశ్చితార్థం జరిగినట్లు సమాచారం. రెండు రోజుల క్రితం వీరిద్దరూ దిగిన ఫొటోను అవీవా తన ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకున్నారు. తర్వాత అదే ఫొటోను 'హైలైట్స్' సెక్షన్‌లో ఉంచారు. దీంతో వీరి ఎంగేజ్‌మెంట్ వార్తలకు ఇది మరింత బలం చేకూర్చినట్లయ్యింది. రేహాన్-అవీవా ఏడేళ్లుగా స్నేహితులు. ఇటీవల అవీవా ముందు రేహాన్ పెళ్లి ప్రతిపాదన తీసుకురాగా.. దానికి ఆమె ఆమోదించినట్లు సమాచారం. వీరి ప్రేమ బంధాన్ని ఇరు కుటుంబాలు అంగీకరించి నిశ్చితార్థం జరిపించినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే దీనిపై గాంధీ, వాద్రా కుటుంబాల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అవీవా కుటుంబసభ్యులు ఢిల్లీకి చెందినవారని, వాద్రా కుటుంబంతో వీరికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సమాచారం. రేహాన్ వాద్రా విజువల్ ఆర్టిస్ట్. వైల్డ్‌లైఫ్, స్ట్రీట్, కమర్షియల్ ఫొటోగ్రఫీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 2021లో ఢిల్లీలోని బికనేర్ హౌస్‌లో 'డార్క్ పర్సెప్షన్' పేరుతో తన తొలి ఎగ్జిబిషన్ నిర్వహించారు. అవీవా కూడా ఫొటోగ్రాఫర్. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ నుంచి జర్నలిజం అండ్ కమ్యూనికేషన్స్ పూర్తి చేశారు. ఓ ఫొటోగ్రఫిక్ స్టూడియో, ప్రొడక్షన్ కంపెనీకి సహ వ్యవస్థాపకురాలిగా వ్యవహరిస్తున్నారు.

# జలదోపిడీ జరుగుతున్న చలనం రాదా

**బనకచర్లపై ఫైల్సు కదులుతుంటే ఏం చేస్తున్నారు**
**బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

ఉద్యమ ద్రోహి, జలదోపిడి ద్రోహి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైమాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు తెలంగాణకు ద్రోహి రేవంత్‌రెడ్డినే అని వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..ఏపీ నిర్మిస్తోన్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌కు సీడబ్ల్యూసీ అనుమతి వచ్చిందని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం లేకుండా సీడబ్ల్యూసీ ఎలా అనుమతి ఇస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని ఆక్షేపించారు హరీశ్‌రావు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిసారి బీఆర్ఎస్ నాయకులను విమర్శించడమే సరిపోతోందని విమర్శించారు. నీటి వాటా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర పోతుందా.. నిద్ర పోతున్నట్లు నటిస్తుందా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. తాను ఎటువంటి ఫేక్ రాజకీయాలు చేయడం లేదని స్పష్టం చేశారు. తెలంగాణతో ఉన్న అనుబంధంతోనే తాను ఇలా మాట్లాడుతున్నానని చెప్పుకొచ్చారు హరీశ్‌రావు. తెలంగాణ జలదోపిడికి సూత్రదారి ఆదిత్య నాథ్ దాస్ అని ఆరోపణలు చేశారు. తెలంగాణ ద్రోహి ఆయనేనని ఆక్షేపించారు. ఆదిత్య నాథ్ దాస్‌ను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ఎంత ధైర్యమని నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ అనుమతి రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేద్దామని హరీశ్‌రావు సూచించారు.

# దుర్గం చెరువులో ఆక్రమణలు

**మట్టితో పూడ్చి పార్కింగ్ దందా**
**రంగంలోకి దిగి ఆక్రమణళ తొలగించిన హైడ్రా**

**హైదరాబాద్,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

నగరంలోని దుర్గం చెరువు ఆక్రమణలకు హైడ్రా అధికారులు చెక్ పెట్టారు. మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ వైపు దుర్గం చెరువులో దాదాపు 5 ఎకరాల మేర ఉన్న ఆక్రమణలను హైడ్రా సిబ్బంది మంగళవారం తొలగించారు. చెరువులో మట్టితో నింపి వాహనాల పెయిడ్ పార్కింగ్ కోసం వినియోగించి ప్రతి నెలా రూ.50 లక్షల వరకూ అద్దెలు వసూలు చేస్తున్న దందాకు తెరదించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని ఆక్రమణలను తొలగించారు. అక్కడి వాహనాలను ఖాళీ చేయించి ప్రస్తుతానికి ఫెన్సింగ్ వేశారు. తర్వాత మట్టిని తొలగిస్తామని అధికారులు తెలిపారు. కబ్జాల పర్వంపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. ఐటీ కారిడార్‌లో ఒకప్పుడు 160 ఎకరాల మేర ఉన్న ఈ చెరువు ప్రస్తుతం 116 ఎకరాలుగా మిగిలిపోయింది. చెరువుకు ఉత్తర దిశ మినహా.. మూడువైపులా ఆక్రమణలకు గురైంది. కబ్జాల పర్వం ఎలా సాగిందో ఎన్ఆర్ఎస్‌సీ అందించిన శాటిలైట్ చిత్రాలు కళ్లకు కడుతున్నాయి.

# సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా రమేశ్ బాధ్యతలు స్వీకరణ

**హైదరాబాద్,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గా 2005 బ్యాచ్ కు చెందిన డాక్టర్ ఎం. రమేశ్, మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ప్రొవిజనింగ్ అండ్ లాజిస్టిక్స్, పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్ ఐజీ గా పని చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడడం, పారదర్శకత, ప్రజా పోలిసింగ్, ప్రజలందరికీ నిష్పక్షపాతంగా సేవలు అందించదానికి అధిక ప్రాధాన్యాన్ని ఇస్తామన్నారు. రానున్న నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 'జీరో ఇన్సిడెంట్ డే' గా జరుపుకోవాలన్నారు.

# గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్

**రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టేసిన ఏపీ హైకోర్టు**

**అమరావతి,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్ దక్కింది. గ్రూప్-2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. కాగా, 2023లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌పై రిజర్వేషన్ల విధానాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను పాటించాలని కోరుతూ అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. 2023లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, పాత నోటిఫికేషన్‌కు బదులు కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అభ్యర్థులు కోరారు. రిజర్వేషన్ల పాయింట్లను సవాల్ చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను తిరస్కరించింది.

# నేడు అయోధ్యకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్

**ద్వాదశి ఉత్సవాల్లో పాల్గొననున్న కేంద్రమంత్రి**

**న్యూఢిల్లీ,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారంనాడు అయోధ్య లో పర్యటించనున్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రాణప్రతిష్ట ద్వాదశి ఉత్సవాల్లో ఆయన పాల్గొంటారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాజ్‌నాథ్ సింగ్ షేర్ చేశారు. ఈనెల 31న తాను అయోధ్యలో ఉంటానని, శ్రీరామజన్మ భూమి తీర్థ క్షేత్రను దర్శించి, ప్రాణప్రతిష్ట ద్వాదశి ఉత్సవాల్లో పాల్గొంటానని తెలిపారు.ఈనెల 31న ప్రాణప్రతిష్ట ద్వాదశి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇటీవల ప్రకటించారు. ఈ ఉత్సవాలకు రాజ్‌నాథ్ సింగ్‌ను ఆహ్వానించామని, ఆయన తన సమ్మతి తెలియజేశారని చెప్పారు. రక్షణ మంత్రి హాజరైతే సీఎం కూడా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. కాగా, ప్రాణ్ ప్రతిష్ట ద్వాదశి ఉత్సవాల్లో రెండోరోజు శ్రీరామ జన్మభూమి మందిర్‌లో యజ్ఞాలు నిర్వహించనున్నారు. తత్వ కలశ్, తత్వ హోమం, మన్యు సూక్త హోమం, రామ్ తారక మంత్ర హోమం నిర్వహిస్తారు. సాయంత్రం పల్లకి ఊరేగింపు నిర్వహిస్తారు. విశ్వప్రసన్న తీర్థ జీ మహరాజ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. గత నెలలో శ్రీరామ జన్మభూమి ఆలయ శిఖరంపై ధర్మధ్వజాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు.

# తెలంగాణలో పెరిగిన చలితీవ్రత

**హైదరాబాద్‌ను వణికిస్తున్న చలి**

**హైదరాబాద్,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు జిల్లాలు చలితో వణికి పోతున్నాయి. రోజురోజుకు కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో చలి తీవ్రత పెరుగుతోంది. సూరీడు కూడా చల్లగానే ఉంటున్నాడు. మంగళవారం తీవ్రమైన చలిగాలులు అల్లాడించాయి. వరుసగాగత కొన్నిరోజులుగా చలి తీవ్రత కనిపిస్తూనే ఉంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. నగరంలోని శేరి లింగంపల్లిలోని హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రాంతం, ఉత్తర తెలంగాణలోని కొమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రాష్ట్రంలోని అత్యంత శీతల ప్రాంతాలుగా నిలిచాయి. శేరి లింగంపల్లిలోని హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రాంతంలో అత్యల్ప ఉష్ణోగ్రత 8.8 డిగ్రీల సెంటీగ్రేడ్‌గా నమోదైంది. నగరంలోని పలు ఇతర ప్రాంతాల ఉష్ణోగ్రతలు కూడా సింగిల్ డిజిట్ మార్కుకు దగ్గరగా ఉన్నాయి. రాజేంద్రనగర్‌లో 10 డిగ్రీలు, మౌలాలిలో 10.2 డిగ్రీలు, గచ్చిబౌలిలో 10.9 డిగ్రీలు, అల్వాల్, కుత్బుల్లాపూర్‌లలో 11 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెల్లవారుజామున పరిస్థితులు ఆఫీసులకు వెళ్లేవారికి, విద్యార్థులకు, వీధి వ్యాపారులకు అసౌకర్యంగా మారిపోయాయి డిసెంబర్ నెలలో చాలా రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3?4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. స్పష్టమైన ఆకాశం, ఉత్తర, ఈశాన్య గాలుల ప్రభావం, రాత్రిపూట రేడియేషన్ శీతలీకరణ కారణంగా చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణ పరిశీలకులు చెబుతున్నారు. హైదరాబాద్ వెలుపల, ఉత్తర, మధ్య తెలంగాణలో కూడా చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంది. కేబీ ఆసిఫాబాద్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత (5.6 డిగ్రీల సెంటీగ్రేడ్) నమోదైంది.

# నూతన వేడుకల్లో క్యాబ్ సర్వీసులపై పోలీసుల నజర్

**ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు**
**ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలన్న పోలీసులు**

**హైదరాబాద్,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

నూతన సంవత్సర వేడుకలకు భాగ్యనగరం సిద్ధమవుతున్న నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకల అనంతరం ప్రజలు ఇంటికి చేరుకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా క్యాబ్, ఆటో, బైక్ సేవల విషయంలో ప్రయాణికులు ఏమైన సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గజరావ్ భూపాల్ విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డిసెంబరు 31వ తేదీ రాత్రి నగరంలో రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాబ్‌లు రాకపోవడం, ఆటో లేదా బైక్ డ్రైవర్లు చెప్పిన ప్రాంతానికి రావడానికి నిరాకరించడం, లేదా సాధారణం కంటే అధికంగా డబ్బు డిమాండ్ చేయడం వంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని జాయింట్ సీపీ వ్యాఖ్యానించారు. అటువంటి పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. ఆటో, క్యాబ్, బైక్ డ్రైవర్లు అధిక చార్జీలు అడిగినా, లేదా బుక్ చేసిన క్యాబ్ రావడంలో నిర్లక్ష్యం చూపినా వెంటనే ఈ 94906 17346 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని గజరావ్ భూపాల్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల అనంతరం రాత్రి వేళ ఒంటరిగా ప్రయాణించే వారు, మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్య ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని కోరారు. న్యూ ఇయర్ సందర్భంగా నగరమంతా ట్రాఫిక్ పోలీసులు, పేట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సురక్షిత ప్రయాణానికి అన్ని చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ఆనందంగా జరుపుకోవాలని, కానీ భద్రత విషయంలో రాజీపడవద్దని సూచించారు. వేడుకల అనంతరం మద్యం సేవించి వాహనం నడపకుండా క్యాబ్ లేదా ఇతర రవాణా సేవలను వినియోగించాలని కోరారు. అదే సమయంలో, రవాణా సేవల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల నిర్ణయంతో ప్రయాణికులకు భరోసా కలిగిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమస్య ఎదురైనప్పుడు నేరుగా పోలీసులను సంప్రదించవచ్చనే అవగాహన ప్రజల్లో పెరిగితే అక్రమ వసూళ్లకు పాల్పడే క్యాబ్ నిర్వాహకులకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో ప్రజలు సురక్షితంగా ఇంటికి చేరేందుకు సైబరాబాద్ పోలీసులు తీసుకున్న ఈ చర్యలు అభినందనీయమని భాగ్యనగరవాసులు అంటున్నారు.

# జగన్ హయాంలో దెబ్బతిన్న ఇరిగేషన్ రంగం

**శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ మైలురాయి**
**కొబ్బరి రైతులకు పెద్ద ఊరటనిచ్చే ప్రయత్నం**
**మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**

**అమరావతి,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

జగన్ హయాంలో ఇరిగేషన్ రంగం చాలా నష్టపోయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. 2017 నుంచి 2018 వరకు గత తెలుగుదేశం పాలనలో జరిగిన డ్రెడ్జింగ్ పనులు మినహా, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి పని కూడా జరుగలేదని విమర్శించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలసి మంత్రి నిమ్మల వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... డ్రైన్ ద్వారా సముద్రపు నీరు రావడంతో వేలాది ఎకరాల్లో రైతులు కొబ్బరి పంట నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, శంకరగుప్తం డ్రైన్ సమస్యను అన్నదాతలు, నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని ప్రస్తావించారు. ఇరిగేషన్ నిపుణులతో ప్రత్యక్షంగా తాను పరిశీలించి, మరో రెండుసార్లు సమీక్షలు జరిపి రూ.20.77 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్ కృషితో ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. ÷శిడు పనులు ప్రారంభించామని అన్నారు. పవన్ కల్యాణ్ హామిని నెరవేర్చేలా, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గోదావరి జిల్లాల శాశ్వత ముంపు పరిష్కారానికి రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే నిర్వహిస్తున్నామని వెల్లడించారు. లైడార్ సర్వే అనంతరం డీపీఆర్ తయారు చేసి, శాశ్వతముంపు నివారణకు సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబుకి అందజేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# నేటినుంచి ప్రజల సేవలో ప్రభుత్వం

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

**అమరావతి,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమాన్ని డిసెంబరు 31, జనవరి 1 తేదీల్లో చేపట్టాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధించిన విజయాలు, సంక్షేమ పథకాల అమలును వివరించాలన్నారు. 'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అగమ్యగోచరంగా మారిందని, చంద్రబాబు సారథ్యంలో విజనరీ పాలన మొదలైందని చెప్పారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం దిశగా పరుగులు పెడుతోందన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సుప్రజా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

**చౌటుప్పల్: జై భీమ్ న్యూస్**



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా సుప్రజా హాస్పిటల్ నాగోల్ హైదరాబాదు వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఆర్థో కు సంబంధించిన డాక్టర్ జనరల్ ఫిజీషియన్ లు పేషెంట్లను పరీక్షించి వారికి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినదని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ ఆర్థో డాక్టర్ డి ఉదయ్ కుమార్ ఫిజిషియన్ శివ కుమార్ జనరల్ మేనేజర్ లోడే కుమారస్వామి మల్లికార్జున్ గౌతమ్ వినయ్ మరి హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, 30 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**



సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్బంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరీటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# మల్కాజిగిరి తొలి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అవినాష్ మహంతి ఐపీఎస్





**మల్కాజిగిరి, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కొత్తగా ఏర్పాటైన మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కు తొలి కమిషనర్‌గా అవినాష్ మహంతి ఐపీఎస్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నేరడ్మేట్ కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని ఉన్నతాధికారులతో ఆయన తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ శాఖ పనితీరు మరింత సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని కమిషనర్ తెలిపారు. కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు చేపడతామని, పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా పోలీస్ వ్యవస్థను మరింత చురుకుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అలాగే మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలు పటిష్టంగా కొనసాగేందుకు అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుని పని చేస్తామని కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ వెల్లడించారు.

# విద్యాధరి" స్కూల్ "విద్యకు నిలయం

**క్రమశిక్షణతో కదం తొక్కుతున్న విద్యాసంస్థ.**
**విద్యార్థి ఆణిముత్యాలను సమాజానికి అందిస్తున్నారు.**
**విద్యార్థుల విద్యా ప్రతిభను మెరుగైన స్థాయిలో పెంపొందిస్తున్నారు.**
**సైన్స్ కార్నివాల్ 2025 లో ప్రతిభను చాటిన విద్యాధరి విద్యార్థులు.**
**యాజమాన్యపు కృషితో విద్యా ప్రమాణాలు పెంపొందించబడుతున్నాయి.**

**హన్మమకొండ జై భీమ్ న్యూస్:-**




క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తూ కొనసాగుతున్న విద్యాసంస్థలలో విద్యాధరి స్కూల్ తన ప్రతిభను ప్రత్యేకమైన రీతిలో 'చాటుతుందని హన్మకొండ వాసులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. పాఠశాల కరస్పాండెంట్ వైవి రావు ప్రిన్సిపాల్ వై. అపర్ణ విద్యార్థిని విద్యార్థులకు విద్య ప్రమాణాలను క్షేత్రస్థాయిలో అందించడమే లక్ష్యంగా పెట్టుకొని పరిపూర్ణమైన విద్యా ప్రమాణాలతో కూడిన బోధనలను పాఠశాల అభివృద్ధిగా భావిస్తుండడం పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగైన స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలపై ఎనలేని నమ్మకాన్ని పెంచుకుంటున్నారు. విద్యార్థులకు విద్యా ప్రతిభను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న విద్యాధరి స్కూల్ యాజమాన్యం ఆణిముత్యాలలాంటి విద్యార్థిని విద్యార్థులను సమాజానికి చేరవేస్తు న్నారనడంలో ఎలాంటి అతియో శక్తి లేదు. యాజమాన్యం కృషి అధ్యాపకుల పట్టుదల విద్యార్థిని విద్యార్థులకు తిరుగులేని విద్యా బోధనలను అందిస్తుందని స్కూల్ ప్రాంతంలోని సమాజం భావిస్తుంది. నేటి సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించడం కన్నా పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకమే గొప్పదనంగా భావిస్తూ విద్యాసంస్థను చెక్కుచెదరని విశ్వాసంతో నడుపుతున్న యాజమాన్యాన్ని కచ్చితంగా అభినందించి తీరాలి. క్రమశిక్షణకు మారుపేరు విద్యాసంస్థకు చిరకాలపు జోరు అదే విద్యాధరి స్కూల్ ప్రభంజనపు హోరుగా ముందుకు సాగుతున్న విద్యాధరి విద్యాసంస్థపై సమాజంలో కావలసినంత విశ్వాసం పెరుగుతుంది. ఈనెల 29,30 తేదీలలో హన్మకొండ జిల్లా హాడుప్స ఆధ్వర్యంలో నిర్వహించబడిన సైన్స్ కార్నివాల్ పోటీ ప్రదర్శనలలో గోపాల్ పూర్ శివారుకు చెందిన విద్యాధరి స్కూల్ విద్యార్థులు కనపరిచిన ప్రతిభకు ఊహించిన దానికన్న ఎక్కువగా బహుమతులు లభించాయి. అందులో ప్రధానంగా కాలినకడక ద్వారా విద్యుత్ ను ఎలా ఉత్పత్తి చేయవచ్చునో ప్రయోగాత్మకంగా చూపించిన ప్రదర్శనకు మొదటి బహుమతికి ఎంపిక చేయబడడం అభినందనీయం. అట్టి ప్రదర్శనను కనపరచిన విద్యార్థులు పి. వేంప్రకాష్ జే. అవినాష్ ప్రథమ బహుమతిని పొందుకొని చక్కని ప్రతిభను కనపరిచారు. సాప్లింగ్ ప్లాంటింగ్ మిషన్ ద్వారా రైతులు ఎలా మొక్కలు నాటాలో చూపించిన మరో ప్రదర్శనకు మొదటి బహుమతి రావడం అద్భుతానికి దారితీసింది అట్టి ప్రదర్శనను కనపరిచిన విద్యార్థినిలు కే. పూర్విష డి. నిత్య సైన్స్ కార్నివాల్ లో పటిష్టమైన పోటీ తత్వాన్ని ఎదుర్కొని ప్రథమ బహుమతిని సాధించి పెట్టారు. అదేవిధంగా పైథాగరస్ సిద్ధాంత ప్రదర్శనకు రెండవ బహుమతికి ఎంపిక చేయబడినది దీనిని జగదీష్ చరణ్ అఖిల్ అను విద్యార్థులు ప్రదర్శించి పాఠశాలకు బహుమతిని తెచ్చారు. హాడుప్స ఆధ్వర్యంలో నిర్వహించబడిన 5 ప్రధాన పోటీ ప్రదర్శనలలో అన్ని విభాగాలలో కొనసాగిన పోటీ తత్వాన్ని తట్టుకొని విద్యాధరి పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రథమ విభాగాలలో రెండు స్థానాలను, ద్వితీయ విభాగంలో ఒక స్థానాన్ని పొందుకొని మూడు బహుమతులను పాఠశాలకు కైవసం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన అత్యుత్తమ ప్రదర్శనకు గాను మూడు బహుమతులు పాఠశాలకు అందించబడడం పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ వైవి రావు ప్రిన్సిపాల్ వై అపర్ణ విద్యార్థినీ విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందించారు. రానున్న కాలంలో మరెన్నో అత్యుత్తమ ప్రదర్శనలతో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమమైన ప్రతిభను కనపరుస్తూ విద్యాధరి స్కూల్ కీర్తి ప్రతిష్టలను సమాజంలో ఉన్నత స్థానంలో గుర్తింపు సాధించి పెట్టే విధంగా ముందుకు సాగాలని పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలతో కూడిన ఆశాబావాన్ని వ్యక్తపరిచారు.

# సైన్స్ ప్రతిభకు చక్కని వేదిక

**విజయవంతంగా ముగిసిన హడుప్స సైన్స్ కార్నివాల్ 2020**
**బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాజిపేట్ ఏసీబీ పి.ప్రశాంత్ రెడ్డి**
**సైన్స్ పరిజ్ఞానం కలిగిన విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**




హనుమకొండ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(హడుప్స) ఆధ్వర్యంలో సైన్స్ కార్నివాల్ 2025 పేరుతో కడిపికొండలోనే విశ్వశాంతి హై స్కూల్ లో ఈనెల 29, 30 తారీఖులలో రెండు రోజుల పాటు సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయబడిందని హడుప్స సంస్థ తెలియజేశారు. ఇందులో 35 స్కూల్స్ నుండి 145 ఎగ్స్ బిడ్స్ ను విద్యార్థులు ప్రదర్శించినట్లు తెలిపారు. 44 హడుప్స సభ్య పాఠశాలల నుండి సుమారు 4900 మంది విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ కార్నివాల్ ను సందర్శించినట్లు తెలిపారు. హడుప్స సైన్స్ కార్నివాల్ 2025 ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా కాజీపేట్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి బహుమతులు పొందిన విద్యార్థులను అభినందిస్తూ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన విధానాన్ని తెలుపుతూ ఈనాటి విద్యార్థులు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలని జ్ఞాన సముపార్జనలో నిరంతరం కృషి చేయాలని ప్రోత్సహించినట్లు తెలిపారు. నూతన ఆవిష్కరణలతో చరిత్రలో స్థానం సాధించాలని పేర్కొన్నట్లు తెలిపారు. గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి తాము చదివిన పాఠశాలలకు ఇలాంటి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా వచ్చే స్థాయికి ఎదగాలని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ అతిథిగా విచ్చేసిన జి.నెహ్రు బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించారు. హాడుప్స సైన్స్ కార్నివాల్ నిర్వహించిన హాడుప్స సంస్థను ప్రత్యేకించి అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని హడుప్స నిర్వహించాలని ఆకాంక్షించారు. అడప్సా కార్నివాల్ 2025లో బహుమతులు పొందిన విద్యార్థులకు జ్ఞాపికలను సర్టిఫికెట్లను ఏసిపి పి.ప్రశాంత్ రెడ్డి జి.నెహ్రు ప్రధానం చేయడం జరిగింది అని తెలిపినారు. ఐదు అంశాలలో ప్రతి అంశం నుండి ప్రథమ ద్వితీయ తృతీయ ప్రోత్సాహక బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు మొత్తంగా 40 మంది విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయబ నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హడుప్స అధ్యక్షులు టి. బుచ్చిబాబ, అధ్యక్షత వహించారు బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించారు. రెండు రోజులు కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏం.సంతోష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి డి .శంకర్ కోశాధికారి ఈ. జనార్ధన్ ముఖ్య సలహాదారు,వీ.సీ.రామారావు అకాడమిక్ కన్వీనర్ ఎం సంపత్ రెడ్డి, హోస్ట్. బి వెంకటరెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ, పి. వెంకట నరసింహా సలహాదారు,ఎం శ్రీనివాస్ రెడ్డి సలహాదారు ఈ రాజేశ్వరరావు,ఎం ,శివానంద్, జి సురేష్ రెడ్డి, ఆర్. నవీన్ రెడ్డి, వై వెంకటేశ్వరరావు, జి.పి. రామచంద్రమూర్తి, సయ్యద్ ,సర్వరాజ్, పి. అనిల్ కుమార్ లతోపాటు వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# అధికారుల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**








స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరుపై పోలీస్ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సన్ ప్రీత్ సింగ్, వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం వరంగల్ సెంట్రల్ జోన్ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. సెంట్రల్ జోన్ కార్యాలయానికి చేరుకున్న కమిషనర్‌కు సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసుల గౌరవ వందనం నిర్వహించారు. అనంతరం సెంట్రల్ జోన్ సీసీ కార్యాలయాన్ని సందర్శించిన కమిషనర్, అక్కడ సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, రికార్డుల నిర్వహణ మరింత క్రమబద్ధంగా ఉండాలని, అన్ని ఫైళ్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. తనిఖీల్లో భాగంగా డీసీపీ కార్యాలయంలో వరంగల్, హనుమకొండ, కాజీపేట డివిజన్లకు సంబంధించిన పలు రికార్డులు, గ్రీవెన్స్ దరఖాస్తులు, రౌడీషీటర్ల వివరాలతో పాటు ఇతర శాఖాపరమైన ఫైళ్లను కమిషనర్ పరిశీలించారు. సెంట్రల్ జోన్ పనితీరును మరింత మెరుగుపర్చేందుకు డీసీపీకి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ తనిఖీల్లో వరంగల్ ఏఎస్పీ శుభం, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ అధికారి మనిషా నేహ్రా తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష నిర్మూలనకు పోరాటం ఆగదు : కేవీపీఎస్ పిలుపు

**31వ డివిజన్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం**

**హన్మకొండ, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారతదేశంలో కుల వివక్ష కొనసాగుతుందని, ఈ కుల అంతరాల కారణంగా వెనుకబడిన తరగతులకు చెందిన కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోలేని పరిస్థితుల్లో మరింతగా కుల వ్యవస్థలోనే మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్ష పూర్తిగా నిర్మూలించబడే వరకు నిరంతర పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. 1980లో స్థాపితమైన కేవీపీఎస్ అనేక పోరాటాల ద్వారా ఎస్సీ, ఎస్టీ పున్నయ్య కమిషన్ అమలు, దళితులకు 100 యూనిట్ల ఉచిత కరెంటు కోసం 342 జీవో, స్మశాన వాటిక స్థలాలకు సంబంధించి 32 జీవోను 12వ జీవో ప్రకారం అమలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రూ.2 లక్షల 50 వేల పారితోషకం, ఒక ఉద్యోగం వంటి హక్కులను సాధించిందని ఆయన గుర్తు చేశారు. దళితులపై నిరంతరం జరుగుతున్న అత్యాచారాలు, దాడులు, గ్రామ బహిష్కరణలు, కుల బహిష్కరణలు, దుహంకార హత్యలను కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తూ నిర్విరామంగా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అయితే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కులం, మతం, ప్రాంతం పేరుతో పాటు చర్చిలు, మసీదుల పేరుతో మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతోందని, ఈ పరిపాలనలో దళితులు ఇంకా వివిధ రూపాల వివక్షకు గురవుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలను మరింత ఉధృతం చేయాలని కోరారు. ఈ సమావేశం అనంతరం 31వ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన ప్రధాన కార్యదర్శిగా గుర్రం రమేష్, అధ్యక్షులుగా నేతకాని భారతి, కార్యదర్శులుగా నాగభూషణం, మామిడి రాజు, రవీందర్, ఉపాధ్యక్షులుగా భాష్పాంగ్ సురేష్, ఆలూరి సౌజన్య, పెంబర్తి ప్రవళిక, శారద, సరిత, కవిత, దేవేందర్, సోషల్ మీడియా బాధ్యులుగా చెరీపల్లి వినయ్ కుమారస్వామిని ఎంపిక చేశారు. మొత్తం 30 మందితో కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.



# చిత్తశుద్ధితో యువత లక్ష్యాన్ని చేరుకోవాలి

**యువతపైనే దేశ భవిష్యత్తు - ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్**




**ధర్మసాగర్, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

చిత్తశుద్ధితో కృషి చేస్తే యువత తమ లక్ష్యాలను తప్పకుండా చేరుకోగలరని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ అన్నారు. ఎస్సై దిలీప్ కూడా ఇదే భావనను వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన ధర్మసాగర్%-%వేలేర్ బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌లో, మేరా యువభారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశాల మేరకు గెలుపొందిన విజేతలకు ఎస్సై దిలీప్, ఎంపీడీవో అనిల్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని సూచించారు. ఒక గమ్యం నిర్దేశించుకుని లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలని, ఆటల్లో గెలుపు%-%ఓటములు సహజమే అయినా క్రీడలను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. జిల్లా, రాష్ట్ర, దేశం అలాగే అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా సమాజంలో గౌరవంగా జీవించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వాలంటీర్లు మంద రాజేష్, ఇసంపల్లి రమేష్, పీడీ శ్రీనాథ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు ప్రభాకర్, భాస్కర్, గణేష్, వేణు, గోపాలకృష్ణ, బాబురావు, మంజుల, రవళి, యూత్ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతీ%-%యువకులు పాల్గొన్నారు

# స్టూడెంట్ వెల్‌నెస్ ప్రోగ్రామ్‌తో వ్యక్తిత్వ వికాసం మెరుగుపడాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హన్మకొండ, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో అమలు చేస్తున్న స్టూడెంట్ వెల్‌నెస్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని స్నేహ శబరీష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అన్ని సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు చేపడుతున్న స్టూడెంట్ వెల్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మానసిక, సామాజిక, నైతిక వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రతి పాఠశాల, కళాశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు లేదా అధ్యాపకులను ఎంపిక చేసి, విద్యార్థుల్లో మానసిక వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే అంశాలపై అవగాహన కల్పించేందుకు బుధవారం కలెక్టరేట్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాస స్థాయిని అంచనా వేసేందుకు ప్రశ్నావళిని రూపొందించాలని, ఫ్రెండ్లీ టీచర్లను ప్రత్యేకంగా ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యాసంస్థలో విద్యార్థుల ప్రవర్తన రీతులపై అవగాహన కలిగిన ఉపాధ్యాయులు ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలన్నారు. స్టూడెంట్ వెల్‌నెస్ శిక్షణ కార్యక్రమం జనవరి 5వ తేదీ వరకు కొనసాగుతుందని, ఆ తర్వాత అంతర్గతంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం తీసుకోవాల్సిన చర్యలను అమలు చేసి, వారి అభివృద్ధి స్థాయిని మూల్యాంకనం చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీఐఈవో గోపాల్, విద్యా శాఖ సీఎంవో సుదర్శన్ రెడ్డి, డీడబ్ల్యూవో జయంతి, మైనారిటీ వెల్ఫేర్ అధికారి కె.ఏ. గౌస్ హైదర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, ఎంజెపీఎస్ డీసీవో ప్రసాద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్, బీసీ అభివృద్ధి అధికారి నరసింహ స్వామి, డిసివో ఉమా మహేశ్వరి, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయానికి సినీ, రాజకీయ ప్రముఖులు తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచి వైకుంఠ ద్వారాలు తెరుచుకోవడంతో పలువురు ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ శ్రీవారిని దర్శించుకున్నారు. ఇద్దరు కుమార్తెలు, మరికొంత మంది కుటుంబసభ్యులతో కలిసి సురేఖ ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకున్నారు. ఏపీ మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్, ఏపీ అసెంబ్లీ స్పీకర్ అచ్చెన్నాయుడు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, దానం నాగేందర్, నటుడు నారా రోహిత తదితరులు కుటుంబ సమేతంగా వచ్చి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్-2026 పోస్టర్ల ఆవిష్కరణ

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ప్రారంభం**




**హన్మకొండ, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వివిధ తరగతుల ఉమ్మడి ప్రవేశాలకు సంబంధించిన కామన్ ఎంట్రెన్స్ టెస్ట్%-%2026 పోస్టర్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఆవిష్కరించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 5వ తరగతి నుంచి ప్రారంభమై వివిధ తరగతుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్%-%2026కు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయాలు, కళాశాలల్లో ప్రవేశాల ద్వారా పేద, బడుగు వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రవేశాల ప్రక్రియపై విద్యార్థులు, తల్లిదండ్రులు పూర్తి సమాచారం తెలుసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# తప్పుడు ఆధారాలతో రాష్ట్రపతి అవార్డు?

**రూ.2 కోట్ల జల్ సంజయ్ పురస్కారంపై తెలంగాణ ఐఏఎస్ అధికారిపై తీవ్ర ఆరోపణలు**

**హైదరాబాద్/మంచిర్యాల, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ సంజయ్ పథకం కింద వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు కుంటలు, నీటి నిల్వల నిర్మాణంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలకు అవార్డులు అందజేస్తామని ప్రకటించింది. ఈ క్రమంలో తెలంగాణలోని మంచిర్యాల జిల్లాకు రూ.2 కోట్ల అవార్డు లభించగా, ఈ అవార్డు మంజూరుపై ఇప్పుడు తీవ్ర వివాదం చెలరేగింది. జల్ సంజయ్ పథకం కింద మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో పనులు పూర్తయ్యాయని తప్పుడు ఆధారాలు చూపించి, అప్పటి మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ రాష్ట్రపతి చేతుల మీదుగా రూ.2 కోట్ల అవార్డు అందుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో పనులు జరిగాయన్న స్పష్టమైన ఆధారాలు లేకుండానే అవార్డు ఎలా మంజూరు అయ్యిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు, భౌతిక ఆధారాలు సమర్పించాల్సిన స్థానంలో, పనులతో ఎలాంటి సంబంధం లేని జాతీయ జెండా ఫొటోను మాత్రమే అప్లోడ్ చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత కీలకమైన పథకంలో పనుల అమలు నిర్ధారణ చేయకుండానే అవార్డు మంజూరు చేయడం ప్రజాధన దుర్వినియోగానికి దారి తీస్తుందని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “దేశవ్యాప్తంగా నిజంగా కష్టపడి పనిచేసిన గ్రామాలు, అధికారులు ఉన్నారు. అలాంటి సందర్భంలో తప్పుడు నివేదికలతో అవార్డులు పొందడం ప్రజాధనానికి ద్రోహం” అంటూ సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలన్న డిమాండ్ కూడా బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ అంశం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో, జల్ సంజయ్ అవార్డు ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం దెబ్బతిన్న పరిస్థితి ఏర్పడింది. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు ఎలాంటి వివరణ ఇస్తారో, విచారణ చేపడతారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించాలి

**డిసెంబర్ 31న ఉల్లంఘనలకు కఠిన చర్యలు**

**కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ**

**కమలాపూర్, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కమలాపూర్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన సంవత్సరం సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హరికృష్ణ, కమలాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల ప్రజలందరికీ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, పాడి పంటలు పండి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, న్యూసెన్స్ సృష్టించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి నేరాలకు పాల్పడిన వారిపై ఎలాంటి సానుభూతి లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించి, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా కమలాపూర్ మండల పరిధిలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, నూతన సంవత్సరాన్ని శాంతియుతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# యూరియా సరఫరా కొనసాగుతోంది

**రైతులు ఆందోళన చెందవద్దు**

**47.68 లక్షల సంచుల యూరియా నిల్వలు**

**కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా**

**హైదరాబాద్,డిసెంబర్ 30(జై భీమ్ న్యూస్):**

జిల్లా కలెక్టర్లతో జరిగిన వీడియోకాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇచ్చిన ఆదేశాలనుసారం అన్ని జిల్లాలలో ఆయా కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా చేపట్టారు. అదేవిధంగా మంత్రి సూచన మేరకు జెడి,ఎడిఎలను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించిన వ్యవసాయశాఖ డైరెక్టర్, వారు వారికి కేటాయించిన జిల్లాలలో పర్యటించి ప్రత్యక్షంగా యూరియా సరఫరాలను పర్యవేక్షించనున్నారు. రబీ సీజన్‌కు గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి వివిధ రకాల ఎరువులుగా మొత్తం 20.10 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుండి అక్టోబర్ నెల నుండి ఇప్పటివరకు రాష్ట్రానికి 5.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, ఇప్పటికే 5.84 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు పేర్కొన్నారు. కేటాయించిన పరిమాణం కంటే 24 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అధికంగా జరిగిందని తెలిపారు. రబీ సీజన్‌లో ఇప్పటివరకు రైతులు 3.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని, ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు, అంటే 47.68 లక్షల సంచులు అందుబాటులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. రబీ సీజన్‌కు అవసరమైనంత యూరియా రాష్ట్రంలో పూర్తిగా అందుబాటులో ఉంది. రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయించిన మేరకు యూరియా సమయానుకూలంగా రాష్ట్రానికి చేరుతోందన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని, భయాందోళనకు గురయి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, అవసరమైన మేరకే రైతులు వినియోగించుకోవాలి అని మంత్రి కోరారు. యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా యూరియా నిల్వల వివరాలను వ్యవసాయ శాఖ విడుదల చేసిందని, అన్ని జిల్లాల్లో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులకు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఎరువుల సరఫరా వ్యవస్థను క్రమబద్ధంగా నిర్వహిస్తోందని, రబీ సీజన్ మొత్తం యూరియా కొరత తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు, రైతులకు అవసరం ఉన్నంత మేరకు యూరియా సరఫరా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అస్లాం బిన్ అబ్దుల్లా



**కొమురం భీం ఆసిఫాబాద్, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) గ్రామ పంచాయితీ 05వ వార్డుకు నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్ అస్లాం బిన్ అబ్దుల్లా ప్రజల విశ్వాసంతో బాధ్యతలు చేపట్టారు. ప్రజల ఓటుతో వచ్చిన ఈ పదవి గౌరవంతో పాటు బాధ్యత కూడా అని భావిస్తున్న ఆయన, అధికార ప్రదర్శన కంటే ప్రజల సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే వార్డు పరిధిలోని మౌలిక వసతులపై సమగ్ర సమీక్ష చేపట్టిన ఆయన, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, వీధిదీపాల నిర్వహణ వంటి అంశాల్లో ఉన్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ దశలవారీగా పరిష్కరించే కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని అన్నారు. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. అర్హులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా, వార్డు స్థాయిలోనే సమస్యలు పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలన్నది తన లక్ష్యమని పేర్కొన్నారు. నూతన వార్డు మెంబర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రతి అంశాన్ని నమోదు చేసి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అస్లాం బిన్ అబ్దుల్లా తెలిపారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొంటూ, చదువు, ఉపాధి, క్రీడలు, స్వచ్ఛంద సేవల ద్వారా యువత శక్తిని అభివృద్ధికి వినియోగించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. వార్డులో కుల, మత, వర్గ భేదాలకు తావులేకుండా సామరస్య వాతావరణం కొనసాగించడమే తన లక్ష్యమని, ప్రజల మధ్య ఐక్యతే అభివృద్ధికి మూలాధారమని ఆయన అన్నారు. అలాగే వార్డు అభివృద్ధికి సంబంధించిన ప్రతి పనిలో పారదర్శకత పాటిస్తానని, నిధుల వినియోగంపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా చూసి, జవాబుదారీతనంతో పనిచేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల ఓటుతో వచ్చిన నమ్మకమే తన అసలైన పెట్టుబడిగా భావిస్తున్నానని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు 05వ వార్డు అభివృద్ధికి నిరంతరం శ్రమించి ప్రజల అంచనాలకు తగిన ఫలితాలు చూపిస్తానని అస్లాం బిన్ అబ్దుల్లా తెలిపారు. ఆయన బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో 05వ వార్డులో అభివృద్ధి వేగవంతమవుతుందనే ఆశాభావం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

# బంగ్లా మాజీ ప్రధాని ఖలీదా జియా మృతి

**కొన్ని రోజులుగా అస్వస్థతో ఆస్పత్రిలో చికిత్స**

**ఢాకా,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బీఎన్‌పీ అధినేత్రి ఖలీదా జియా(80) కన్నుమూశారు. గుండె, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ సోకడంతో నవంబర్ 23న ఢాకాలోని ఎవర్ కేర్ ఆస్పత్రిలో చేరారు. ఆమెకు న్యూమోనియా సోకినట్లు డాక్టర్లు నిర్ధరించారు. ఆ తర్వాత వేగంగా ఆమె ఆరోగ్యం క్షీణించింది. గుండె, కిడ్నీ, లివర్, డయాబెటిస్, ఊపిరితిత్తులు తదితర ఆరోగ్య సమస్యలు తీవ్రమయ్యాయి. దీంతో మంగళవారం ఉదయం 6 గంటలకు ఫజ్రు ప్రార్థనల తర్వాత ఆమె తుదిశ్వాస విడిచారు. ఖలీదా జియా బంగ్లాదేశ్ రాజకీయాలపై బలమైన ముద్ర వేశారు. ఆమె 1991 - 1996, 2001 - 2006 మధ్య పదేళ్లపాటు ప్రధానిగా పని చేశారు. బంగ్లాదేశ్‌లో కేర్ టేకర్ గవర్నమెంట్ వ్యవస్థను ఆమె తొలుత ప్రవేశపెట్టారు. అవినీతి కేసులో 2018 నుంచి 2020 వరకు జైల్లో గడిపారు. ఇటీవల ఆమె కుమారుడు తారిక్ రెహమాన్ 17 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టారు. మరో కుమారుడు అరాఫత్ రెహమాన్ కోకో కొన్నేళ్ల క్రితం మలేసియాలో కన్నుమూశారు. 1945లో వ్యాపారవేత్త సికందర్ కుటుంబంలో జన్మించిన ఖలీదాజియా.. 1960లో జియావుర్ రెహమాన్‌ను వివాహం చేసుకొన్నారు. బంగ్లా విమోచన యుద్ధంలో జియావుర్ పాక్‌పై తిరుగుబాటు చేసి యుద్ధంలో పాల్గొన్నారు. 1981లో ఆయన హత్య తర్వాత బీఎన్‌పీలో నాయకత్వ సంక్షోభం ఏర్పడింది. దీంతో ఖలిదా జియా పార్టీ పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత పదేళ్లకు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.

# ఖలీదా మృతికి మోడీ సంతాపం

**నేడు అంత్యక్రియలకు జై శంకర్ హాజరు**

**న్యూఢిల్లీ,డిసెంబరు 30 (జై భీమ్ న్యూస్):**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్‌పర్సన్ బేగం ఖలీదా జియా అంత్యక్రియలకు భారత ప్రభుత్వం తరఫున కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ హాజరవుతున్నారు. ఇందుకోసం బుధవారంనాడు ఆయన ఢాకా బయలుదేరి వెళ్తున్నారు. ఇటీవల కాలంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు క్షీణించిన తరుణంలో జైశంకర్ ఢాకా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. బేగం ఖలీదా జియా (80) సుదీర్ఘ అస్వస్థతతో మంగళవారం ఉదయం 6 గంటలకు ఢాకా అపోలో ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. గుండె, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో నవంబర్ 23న ఆసుపత్రిలో చేరిన ఆమె 36 రోజులుగా చికిత్స పొందుతున్నారు. దేశ తొలి మహిళా ప్రధానిగా బంగ్లాదేశ్ అభివృద్ధి, భారత్‌తో సత్సంబంధాలకు జియా విశేష కృషి చేశారు. బేగం ఖలీదా జియా మృతికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. భారత్-బంగ్లా సంబంధాల బలోపేతానికి బేగం ఖలీదా జియా చేసిన కృషిని ప్రశంసించారు. ఆమె కుటుంబానికి, బంగ్లా ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 2015లో ఢాకాలో ఆమెతో ఒక సమావేశంలో పాల్గొన్నానని, ఆమె గొప్ప దార్శనికురాలని గుర్తుచేసుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి, కుటుంబ సభ్యులకు మనోస్థైర్యం కలగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# శ్రీ సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా జాతర నిర్వహిస్తాం





**యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు, 30 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా పకడ్బందీగా జాతర నిర్వహిస్తామని, అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలో కల్వపల్లి నుంచి ఊరట్టం వరకు రహదారి పనులు, కల్వర్టు నిర్మాణాలు, ఊరట్టం%-%కొండాయి రహదారి పనులు, ఆలయ ప్రాంగణం ఫ్లోరింగ్ పనులను మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రాలతో కలిసి పరిశీలించారు. అనంతరం మేడారం హరిత హోటల్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జాతర అభివృద్ధి పనుల పురోగతిని శాఖల వారీగా కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. షిఫ్టుల వారీగా సిబ్బందిని వినియోగిస్తూ యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో మనస్ఫూర్తిగా పనిచేయాలని సూచించారు. గత జాతర కంటే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలు ముందుగానే కల్పించాలని ఆదేశించారు. జాతర సమయంలో విద్యుత్ సరఫరాలో క్షణకాలం కూడా అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, తాడ్వాయి, పసర, మేడారం చుట్టుపక్కల 10 గ్రామాల వరకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల ఇరువైపులా బోర్‌వెల్స్, చేతిపంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూలైన్లు, షెడ్లు జాతర నిర్వహణలో కీలకమని పేర్కొంటూ వాటి నిర్మాణాల్లో వేగం పెంచాలని అన్నారు. ములుగు ఘట్టమ్మ వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన, కొత్తూరు%-%నార్లపూర్ రహదారి పనులు, గోవిందరాజుల పూజారుల కోసం ఊరట్టం వద్ద నిర్మిస్తున్న వెయిటింగ్ హాల్ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులతో పాటు జాతర అనంతరం వచ్చే భక్తులకు కూడా నిరంతర వైద్య సేవలు అందించాలని, రహదారుల జంక్షన్ల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్, చిలకలగుట్ట, పార్కింగ్ ప్రాంతాలు, ములుగు ఘట్టమ్మ వద్ద ఫీడింగ్ రూమ్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ రవీందర్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా నగరాభివృద్ధి

**చెత్త, కాలుష్య నివారణ అతిపెద్ద టాస్క్**

**చెత్త ఏరివేతకు వారినికి మూడ్రోజులు స్పెషల్ డ్రైవ్**

**ప్లాస్టిక రహిత నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు**

**నాలాలు, చెరువుల ఆక్రమణలు కాకుండా చూడాలి**

**జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు**

**గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్‌కు మారాలి**

**జోనల్ కమిషనర్లకు సిఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం**

**హైదరాబాద్, డిసెంబర్ 30(జై భీమ్ న్యూస్):**

ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కొత్త జోనల్ కమిషనర్లతో సమావేశమైన సీఎం.. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో కొత్త జోనల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశర చేశారు. క్యూర్ పరిధిలో సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా చేశాం. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. జోనల్ కమిషనర్లు ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందే. జోన్ల వారీగా సమస్యలు పరిష్కరించే బాధ్యత కమిషనర్లదే అని స్పష్టం చేశారు. నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ. నెలకు 3 రోజులు పారిశుద్ధ్య పనుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. నగరగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా చర్యలు చేపట్టాలి. క్యూర్ పరిధిలో డీజీల్ బస్సులు, ఆటోల స్థానంలో విద్యుత్ వాహనాలు తీసుకురావాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నరెన్స్‌కు మారాలి. జనవరి నుంచి నాలాల పూడికతీత పనులు చేపట్టాలి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు బాధ్యత తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. మంచి ఫలితాలు రాబట్టాలంటే ..జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని వ్యాఖ్యానించారు. క్యూర్ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని చెప్పుకొచ్చారు. పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన అని తెలిపారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ అని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్‌లదేనని స్పష్టం చేశారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని దిశానిర్దేశంచేశారు. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, రోడ్లపై గుంతలు కనిపించొద్దని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలని నిర్దేశించారు. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్యూర్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారని పేర్కొన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వీలైనంత స్పీడ్‌గా రెస్పాన్స్ అవ్వాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించుకోవాలని సూచించారు. అధికారులు అందరూ కలిసి పనిచేస్తేనే నగరం భవిష్యత్ బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం

**డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితా, తలసాని**

**బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**ప్రకటన విడుదల చేసిన అగ్రనేత కెసిఆర్**

**హైదరాబాద్,డిసెంబరు 30(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్ఎస్ ఎ÷-లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది



మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

# పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు

మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.



# పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్ళ తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



# జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.



## గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.




## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?

ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిపుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.



## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు

చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



# కూతురు అన్షు గురించి జరుగుతున్న ప్రచారంపై రోజా స్పందన

రాజకీయ వేదికపై ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందిన వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా... తాజాగా తన కుమార్తె అన్షు మాలికపై సోషల్ మీడియాలో వస్తున్న రూమర్లకు తెర దించారు. అన్షు ఒక స్టార్ హీరో ఇంటికి కోడలుగా వెళుతోందని, హీరోయిన్ గా సినీ రంగంలోకి ఎంట్రీ ఇస్తుందని... ఇలా అనే రకాలుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ఊహాగానాలపై రోజా తాజాగా ఇంటర్వ్యూలో స్పందిస్తూ పూర్తి స్పష్టత ఇచ్చారు. అన్షుకు నటి కావాలనే కోరిక లేదని రోజా తెలిపారు. ఆమె సైంటిస్ట్ కావాలనుకుంటోందని, అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ పరిశోధనలపై దృష్టి సారిస్తోందని చెప్పారు. ఇటాలియన్ భాష కూడా నేర్చుకుంటోందని తెలిపారు. పిల్లలపై తాను ఎలాంటి ఒత్తిడి పెట్టనని, వాళ్ల భవిష్యత్తును నిర్ణయించుకునే స్వేచ్ఛ వారికి ఉంటుందని చెప్పారు. ఒక స్టార్ హీరో ఇంటి కోడలు కాబోతోందనే ప్రచారంపై స్పందిస్తూ... ఆ స్టార్ ఎవరో చెబితే తాను కూడా తెలుసుకుంటానని నవ్వుతూ సమాధానమిచ్చారు.

# దక్షిణాది సినిమాలను 'ధురంధర్' ఎడమ కాలితో వెనక్కి తన్నాడు: రామ్ గోపాల్ వర్మ



బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ హీరోగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్' సూపర్ హిట్‌గా నిలిచింది. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే రూ. 1,100 కోట్లు వసూలు చేసి, బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. 2025లో విడుదలైన భారతీయ చిత్రాలలో అత్యధిక వసూళ్లను సాధించిన సినిమాగా కూడా 'ధురంధర్' రికార్డు సృష్టించింది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కూడా సినిమా క్రేజ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. ధురంధర్ మూవీ బాలీవుడ్ పై దక్షిణ సినిమాల ఆధిపత్యానికి గట్టి సమాధానం ఇచ్చిందని తెలిపారు. 2026లో విడుదల కాబోతున్న 'ధురంధర్ 2' మరింత పవర్‌ఫుల్ అనుభవంగా ప్రేక్షకుల ముందుకు రానుందని వర్మ ట్వీట్‌లో తెలిపారు. వర్మ చెప్పిన వివరాల ప్రకారం, "బాలీవుడ్ పై సడెన్‌గా దూసుకువచ్చిన సౌత్ సినిమాల ఫైర్‌ను 'ధురంధర్' మూవీతో ఆదిత్య ధర్ తన ఎడమ కాలితో వెనక్కి తన్నాడు. ఇప్పుడు తన కుడి కాలుతో తన్నడానికి 'ధురంధర్ 2'ని రెడీ చేస్తున్నాడు. పార్ట్-1 మిమ్మల్ని భయపెట్టినట్లయితే, పార్ట్-2 మిమ్మల్ని వణికిస్తుంది" అని ఆయన అన్నారు. ప్రేక్షకులు కూడా ఇప్పటికే 'ధురంధర్ 2' కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఈ సీక్వెల్ 2026 మార్చి 19న విడుదల కాబోతోంది. హిందీతో పాటు దక్షిణాది అన్ని భాషల్లోనూ ఈ సినిమా ప్రదర్శనకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం సీక్వెల్‌కు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులు జోరుగా జరుగుతున్నాయి.

# నాకే ఎందుకిలా జరుగుతోంది?: కన్నీళ్లు పెట్టుకున్న నందూ!

నందూ ఇండస్ట్రీకి వచ్చి చాలా కాలమవుతోంది. తనకి నచ్చిన కథలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. అయితే సరైన బ్రేక్ మాత్రం రావడం లేదు. తాజాగా 'ఇట్లు మీ జాఫర్' యూ ట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో నందూ అనేక విషయాలను ప్రస్తావించాడు. "నాతో కలిసి నటించిన వాళ్లంతా ఎక్కడికో వెళ్లిపోయారు. సిద్ధూ జొన్నలగడ్డ .. అంజలి .. విజయ్ దేవరకొండ .. ప్రియదర్శి ఇలా చాలామంది ఉన్నారు. నేను మాత్రం ఇక్కడే ఉండిపోయాను" అని అన్నాడు. "నేను వెనకబడి పోవడానికి గల కారణాలను గురించిన ఆలోచన చేస్తే, లోపం నాలోనే ఉందనే విషయం ఈ మధ్యనే అర్థమైంది. కొన్ని సినిమాల విషయంలో రాజీపడటమే అందుకు ఒక కారణంగా నాకు కనిపించింది. నటుడిగా నేను ఫెయిల్ కాలేదు. కానీ నాకు తెలియకుండానే నా సినిమాలపై ఒక ముద్రపడిపోయింది. ఆ ముద్ర నుంచి బయటపడటానికి చాలాకాలం పట్టింది. నేను ఇంత గ్యాప్ తీసుకోవడానికి కారణం, మంచి కథ కోసమే .. లీడ్ రోల్ కోసమే" అని చెప్పాడు. "ఒక పెద్ద బ్యానర్లో ఛాన్స్ వచ్చింది .. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్. ఆ సినిమా ఆగిపోయింది .. కాకపోతే అంతకుముందే వాళ్లు నన్ను తీసేశారు. మరో పెద్ద బ్యానర్లో ఇద్దరు హీరోలలో ఒకరిగా నన్ను తీసుకున్నారు. కానీ నాకు చెప్పకుండా నా రోల్ ను వేరే వాళ్లతో రీ షూట్ చేశారు. చివరికి ఫంక్షన్ కి వెళ్లినా పట్టించుకోలేదు. కొంతమంది తెలుగు హీరోయిన్స్ నేను హీరోనని తెలిసి, కథ కూడా వినకుండా 'నో' చెప్పారు. వీటికి తోడు అనవసరమైన విషయాలలో నా పేరును ఇరికించడం కూడా ప్రభావం చూపింది. ఇవన్నీ చూసినప్పుడు అన్నీ వదిలేసి ఎక్కడికైనా వెళ్లిపోవాలని కూడా అనిపించింది" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు.



# ఈ తొమ్మిదేళ్లలో నేను గర్వపడే అంశం ఇదే: రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక మందన్న సినీ పరిశ్రమలో అడుగుపెట్టి విజయవంతంగా తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్నారు. కన్నడ చిత్రం 'కిరిక్ పార్టీ'తో వెండితెరకు పరిచయమైన ఈ భామ.. అనతి కాలంలోనే పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ఈ తొమ్మిదేళ్ల మైలురాయిని పురస్కరించుకుని అభిమానులు ఆమెపై కురిపిస్తున్న ప్రేమకు ఫిదా అయిన రష్మిక.. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ వేదికగా ఒక ఎమోషనల్ నోట్ షేర్ చేశారు. "తొమ్మిదేళ్లు గడిచిపోయాయంటే నమ్మలేకపోతున్నాను. ఇప్పటివరకు 26 సినిమాల్లో నటించాను. అయితే నా సినిమాల కంటే.. ఈ ప్రయాణంలో నేను సంపాదించుకున్న నా 'ఫ్యామిలీ' (అభిమానులు)ని చూసి ఎక్కువగా గర్వపడుతున్నాను. మీ ప్రేమ, నమ్మకం, ఓర్పు.. చిన్న చిన్న క్షణాలు, పెద్ద విజయాలు.. ఈ తొమ్మిదేళ్లలోని ప్రతి విషయం నా గుండెను నింపేశాయి. సంతోషం, గర్వం, కృతజ్ఞతతో నా మనసు నిండిపోయింది" అని రష్మిక పేర్కొన్నారు. సోషల్ మీడియాలో అభిమానులు పెడుతున్న పోస్టులు, మెసేజ్‌లు, ట్వీట్లు చదువుతుంటే తనకెంతో ఆనందంగా ఉందని రష్మిక తెలిపారు. "మీ మెసేజ్‌లు నా మోముపై చిరునవ్వును తెప్పించాయి. ఎంతో ప్రశాంతంగా, సంతోషంగా అనిపిస్తోంది. నా ప్రతి గెలుపులో, ఓటమిలో, సందేహాల్లో.. ప్రతి దశలోనూ నాకు తోడుగా నిలిచినందుకు ధన్యవాదాలు" అని రాసుకొచ్చారు. అసలు ఈ తొమ్మిదేళ్లు ఇండస్ట్రీలో ఎలా నెట్టుకురాగలిగానో తనకే తెలియదని, కేవలం అభిమానుల వల్లే ఇది సాధ్యమైందని 'పుష్ప' నటి చెప్పుకొచ్చారు. తాను ఎలా ఉన్నానో అలా అంగీకరించి, ఇంత గొప్పగా ప్రేమిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. "మన మధ్య ఉన్న బంధం నటి-ప్రేక్షకుడు అనే స్థాయిని దాటి ఎప్పుడో కుటుంబ బంధంగా మారిపోయింది. అది నాకు ఎంతో విలువైనది. మిమ్మల్ని ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటాను" అని రష్మిక ఎమోషనల్ అయ్యారు. భవిష్యత్తులోనూ మరింత కష్టపడి, మంచి సినిమాలు చేసి అభిమానులు గర్వపడేలా చేస్తానని రష్మిక మాటిచ్చారు. ఎల్లప్పుడూ మీ ప్రేమ, మద్దతు తనకు కావాలని కోరుతూ.. "ఎప్పటికీ మీ రష్మిక" అంటూ తన నోట్‌ను ముగించారు.